04112024-DIS-17_Layout 1 11/4/2024 3:48 AM Page 1

పంటలను పరిశీలించిన అధికారులు

'నమస్తే' కథనానికి స్పందన

వరి పొలాలను పరిశీలిస్తున్న విద్యుత్ ఏఈ

దహెగాం, నవంబర్ 3 : 'అప్రకటిత కోతలు అన్నదాతకు అవస్థలు' అనే కథనం నమస్తే తెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు, ఏఈ రవీందర్ ఆధ్వర్యంలో అగ్గాం గ్రామానికి వెళ్లి రైతులతో కలిసి పొలాల వద్దకు వెళ్లారు. ఎండిన పంటలను పరిశీలించి ఇంకోసారి ఇటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు ఉన్నతాధికారులకు నివేదించడానికి రైతులతో ఒక లెటర్ రాయించుకున్నారు. 'నమస్తే'లో వచ్చిన కథనంతో అధికారులు స్పందించిన తీరుపై రైతుల హర్షం వ్యక్తం చేశారు.

బదిలీపై వెళ్లిన ఎంఈవోకు సన్మానం

కాగజ్‌నగర్, నవంబర్ 3: కాగజ్‌నగర్ మండల ఎంఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన ఇన్‌చార్జి ఎంఈవో గడ్డం భిక్షపతిని ఆదివారం పీఆర్‌టీయూ టీఎస్ మండల కార్యవర్గం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈవో బాధ్యతలతోపాటు పీఆర్‌టీయూ టీఎస్ సంఘం బాధ్యతలు కూడా బాధ్యతయుతంగా నిర్వహించారని స్పష్టం చేశారు. ఎంఈవో ప్రభాకర్, గౌరవ అధ్యక్షుడు నరసింహ చారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎనగంటి భిక్షపతి, ప్రత్తిపాక శ్రావణ్ కుమార్, జిల్లా సహాయ అధ్యక్షుడు రాకేశ్, జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, రాష్ట్ర నాయకులు పర్శ చంద్రశేఖర్, ప్రతినిధులు రమేశ్, ఇందారపు ప్రకాశ్, సాంబశివరావు, రాంచందర్, దామోదర్, లాలాజీ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

జైనూర్, నవంబర్ 3 : ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా గోండు చిత్ర కళాకారుడు మాడావి ఆనంద్‌రావ్ అవార్డు అందుకున్నారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆనంద్‌రావ్‌ను సీఐ రమేశ్, ఎస్ఐ సాగర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. బూసిమెట్ట నుంచి ఆదివాసీ కళాకారుడిగా పేరు తెచ్చుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆదివాసీ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు చిత్రకళ నైపుణ్యంలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఉక జంగు, మాడావి రాజేశ్, ఏఎస్ఐ ఉద్దవ్ పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

ఆలయ భూములను రక్షించాలని రాస్తారోకో

బెల్లంపల్లి, నవంబర్ 3 : పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ భూములను రక్షించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ మాట్లాడుతూ.. గతంలో ఆలయ భూములను కబ్జా చేశారని కమిటీ సభ్యులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎండోమెంట్ అధికారులు సర్వే చేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు భూమిని కబ్జా చేయడానికి జేసీబీతో చదును చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ముసుగులో ఉన్న కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, దూది ప్రకాష్, శ్రీనివాస్, దీపారాణి, అశోక్, కొండబాబు పాల్గొన్నారు.

గూడెంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

గూడెంలో కార్తీక సందడి

దండేపల్లి, నవంబర్ 3 : దండేపల్లి మండలంలోని గూడెం రమాసహిత ఆలయంలో ఆదివారం కార్తీక సందడి నెలకున్నది. ముందుగా భక్తులు పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు. నదీలో కార్తీక దీపాలు వదిలి, గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. అనంతరం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకున్నది.

సర్వేను సక్సెస్ చేయాలి..

సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో హరికృష్ణ

బెల్లంపల్లి, నవంబర్ 3 : ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వైస్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావుతో కలిసి మాట్లాడారు. సర్వే పూర్తయ్యే వరకు సహకరించాలని కోరారు. అనంతరం స్టేషన్‌రోడ్డు కాలనీలో ఇంటింటి సర్వేను ఆర్డీవో పరిశీలించారు.

టీయూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కాగజ్‌నగర్, నవంబర్ 3: ఆసిఫాబాద్ జిల్లా టీయూటీఎఫ్ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నూతన అధ్యక్షుడు బత్తుల శాంతి కుమార్, గౌరవ అధ్యక్షుడు గోడం జనార్దన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల సదాశివ్, మహిళా సహాయ అధ్యక్షురాలు సవిత, మహిళా కార్యదర్శిగా లావణ్య శిల్పలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ.. జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, ఈ-కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలని, పీఆర్‌సీ అమలు, ఖాళీగా ఉన్న పీజీహెచ్‌ఎం పోస్టులను భర్తీ చేయాలని, సీపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని, 317 సమస్యను కమిటీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమగ్ర కుటుంబ సర్వేపై ప్రచారం

జైపూర్, నవంబర్ 3 : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు జైపూర్ మండల కేంద్రం, పెగడపల్లి గ్రామాల్లో సర్వేపై అవగాహన కల్పించారు. పంచాయతీ అధికారితోపాటు ఎంపీవో బాపూరావ్, ఎన్యూమరేటర్ బ్లాక్(ఈబీ) సిబ్బంది స్టిక్కర్లు అంటించారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఉదయ్‌కుమార్, పావని పాల్గొన్నారు.

పద్మశాలి సేవ సంఘం సమావేశం

కాగజ్‌నగర్, నవంబర్ 3 : పట్టణంలోని ద్వారకానగర్ కాలనీలో గల పద్మశాలి సేవ సంఘం భవనంలో ఆదివారం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ మాట్లాడారు. పట్టణ పద్మశాలి సేవ సంఘం నిర్మాణంలో భాగంగా సంఘ పటిష్టత కొరకై సంఘం తరపున నిర్వహించే ప్రతి కార్యక్రమానికి చట్టబద్ధత, గౌరవం, హోదా వుండాలన్నారు. అందుకు సంఘం పేరుతో రిజిస్ట్రేషన్ కలిగివుండాలనే సంకల్పంతో పూర్తి బైలాస్ తో, సంఘం లోగోతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, కోశాధికారి దండే నరేశ్, ఉపాధ్యక్షుడు పొట్లబత్తిని సదానందం, వంగరి రవికుమార్, పడాల రాజయ్య, పుట్ట దత్తాత్రి, చేరాల శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు సామల విశ్వేశ్వరరావు, గౌరవ సలహాదారులు గాదే వేంకటి, గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి కోడం గంగాధర్, దాసరి నారాయణ, బొల్లు చంద్రమౌళి, కొంగ శ్రీనివాస్, రాపల్లి కనకరాజు, ఎక్కలదేవి వేంకట రాములు, సిందం వెంకటేశం పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌ను సక్సెస్ చేయాలి

బెల్లంపల్లి, నవంబర్ 3 : ఈ నెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద సంబంధిత సెమినార్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, నారాయణ, మల్లయ్య, రాజారామ్, అన్వేశ్, అనంతరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కాగజ్‌నగర్, నవంబర్ 3: కాగజ్‌నగర్ పట్టణం సర్‌సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం కౌటాల మండలం ముత్తంపేట్‌కు చెందిన నలుగురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. ఈయన వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

12 ఎకరాల్లో స్పోర్ట్స్ స్టేడియం

స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 3 : జిల్లా కేంద్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తానని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. ఆదివారం సాయికుంటలో గల 14 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 14 ఎకరాల స్థలంలో రెండెకరాలు నర్సింగ్ కళాశాలకు, 12 ఎకరాలు ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కేటాయించనున్నట్లు తెలిపారు. అందులో ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, స్విమింగ్ పూల్ నిర్మిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి క్రీడాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

హాజీపూర్, నవంబర్ 3 : తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి కాలేజీ రోడ్డులో స్థలం కేటాయించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలు, సంఘ భవన నిర్మాణానికి సంబంధించిన స్థలంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో సెక్రెటరీ గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్ ఉన్నారు.

జీఎంను సన్మానించిన ఎమ్మెల్యే

సీసీసీ నస్పూర్, నవంబర్ 3 3 : పదవీ విరమణ పొందిన శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డిని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సన్మానించారు. ఆదివారం సీసీసీ బంగ్లాస్ ఏరియా ఆఫీసర్స్ క్లబ్‌లో అధికారుల సంఘం నిర్వహించిన సన్మాన సభకు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు హాజరయ్యారు. జీఎం సంజీవరెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఎస్‌వోటూజీఎం సత్యనారాయణ, జీఎం సేఫ్టీ రఘుకుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కాసిపేట, నవంబర్ 3 : తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అండర్ 19 నెట్ బాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో కే.కృష్ణ, అండర్ 19 ఖోఖో పోటీల్లో పి.ప్రశాంత్, ఖోఖో బాలికల అండర్ 19 విభాగంలో ఎస్. శిరీష ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

పొలంబాటలో విద్యుత్ అధికారులు

సీసీసీ నస్పూర్, నవంబర్ 3 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లిలో ఆదివారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. నస్పూర్ ఏఈ శ్రీనివాస్ రైతులకు విద్యుత్ వినియోగం, నాణ్యతపై అవగాహన కల్పించారు. నాణ్యత కలిగిన విద్యుత్ మోటర్లు, స్టాటర్లు వినియోగించాలని సూచించారు. రైతులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వివరించారు. స్తంభాలు వంగిన, వైర్లు వేలాడి కనిపించిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్లలో ఫీజులు వేయవద్దని, ఆటోమేటిక్ స్టాటర్లు వినియోగించరాదని చెప్పారు. రైతులు పాపాలాల్, లక్ష్మణ్, వెంకటస్వామి, బాపన్న, నాగయ్య, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.